TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.12, Himayatnagar, Hyderabad-500029,Telangana State, Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

# వెండితెరపై పల్లె వాతావరణాన్ని ఆవిష్కరించిన "మా ఊరు"

తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రతీ శనివారం నిర్వహించే 'చర్చ' కార్యక్రమంలో భాగంగా ఈ వారం చర్చ–192– సెప్టెంబర్ 19, 2015 శనివారం సాయంత్రం 6 గం॥లకు 'మా ఊరు' సినిమా ప్రదర్శన జరిగింది. తదనంతరం చర్చా కార్యక్రమం జరిగింది. తెలంగాణ లోని ఒక పల్లెను వెండితెరపై అత్యద్భుతంగా ఆవిష్కరించిన చిత్రమిది. ఈ సందర్భంగా పలువురు వక్తలు ఈ చిత్రంపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

అన్ని చిత్రాలకంటే శ్రద్ధగా చూసిన ఈ చిత్రం మన అందరికి మన గ్రామాన్ని, ఆత్మను, అమ్మను గుర్తు చేసింది. బొద్రాయి చుట్టూ నిర్మించబడియున్న గ్రామాన్ని చూపించిన ఈ సినిమా తెలంగాణలోని పల్లెను వెండి తెరపై అత్యద్భుతంగా ఆవిష్కరించిన ఈ చిత్రం 1987లో బి. నర్సింగ్‌రావు దర్శకత్వంలో నిర్మించారు. ఈ చిత్రానికి 36వ జాతీయ చలనచిత్ర ప్రదర్శన ఉత్సవంలో ఈ చిత్రానికి బెస్ట్ ఆంత్రోపోలాజికల్ / ఎత్నోగ్రాఫిక్ ఫిల్మ్ అవార్డు లభించింది.

"కదురు, కవ్వం, కర్రు కదులుతుంటే కఱవు ఎక్కడిది" వీటన్నింటికి ఉన్న సంబంధాన్ని, ఉత్పత్తి చేసే విధానం, వృత్తి, కళ, సేవా అన్నింటిని దృశ్యరూపంలో చూపించిన ఈ చిత్రం శివ సత్తుల నుంచి ప్రతి వృత్తిని, గ్రామంలో ప్రతి సమస్యను చూపించిన చిత్రం. ఈ సినిమా తీయడానికి వాళ్ళు ఎంతో శ్రమించి తీసినారు. ఇలాంటి చిత్రాలు ఇంకా రావాలి.

మన అందరం కూడా కనుమరుగైపోతున్న మన గ్రామాలకు సంబంధించిన చరిత్రను రికార్డ్ చేయాలి. కనీసం అక్షర రూపంలో పుస్తకాలను తీసుకురావాలని అదే మనం మన గ్రామానికి, మన మాతృ భూమికి ఋణం తీర్చుకొనే అవకాశం అని వక్తలు పేర్కొన్నారు.

ఈ రోజు వృత్తులు అన్ని విధ్వంసం అయినాయి. మన గోరటి వెంకన్న చెప్పినట్టు "కుమ్మరి వాముల తుమ్మల మొలిసినాయి, సాలెల మగ్గం పడుగులిరిగినది' పల్లె కన్నీరు పెడుతుందో కనపడని కుట్రల....

పల్లెల విధ్వంసాన్ని ఆపాలి. కుల వృత్తుల పాత్ర వహించాలి. పండుగలకు, శుభకార్యాలకు, మన దైనందిన జీవితంలో కుల వృత్తులకు సంబంధించిన ఉత్పత్తులను ఉపయోగించుకుని వృత్తులను కాపాడుకోవాలని, వీటన్నింటినీ మన తరువాతి తరాలకు అందేలా, తెలిసేలా ఉండాలని వక్తలు పేర్కొన్నారు.

గ్లోబలైజేషన్‌లో వాహనాలు కొనడానికి ఋణాలిస్తారు కాని వృత్తులకు సంబంధించి పనిముట్లుకు ఋణాలు ఇవ్వరు. మనమందరం ఈ ప్రపంచీకరణకు వ్యతిరేకంగా పని చెయ్యాలి అని వక్తలు పేర్కొన్నారు.

ఈ సినిమా పేరు వినగానే చిన్ననాటి జ్ఞాపకాలు, గ్రామీణ సంప్రదాయాలు గుర్తుకొచ్చాయన్నారు. వేగంగా మారుతున్న సమాజంలో ఈ సినిమా మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉందన్నారు. ఊరు అనేది ఒక గని లాంటిదని, మాటలు లేకుండానే ఊరు సంప్రదాయాలను సంగీతంతోనే ఎంతో అద్భుతంగా చిత్రీకరించారని అన్నారు. ఈ సినిమా చూస్తుంటే భరత్‌భూషణ్ ఫోటోగ్రఫీ గుర్తుకు వచ్చిందని, అంత గొప్ప కళా హృదయంతో నరసింగరావు ఈ సినిమాను తీశారని కొనియాడారు. ఈ సినిమా నరసింగరావు గారి కళాపోషణకు దర్పణం పడుతుందని అన్నారు. తెలంగాణ గ్రామీణ సంప్రదాయంలో చావు కూడా ఒక పెళ్ళి లాంటిదేనని, ఆ సన్నివేశాన్ని ఎంతో అద్భుతంగా తెరకెక్కించారని అన్నారు. మన గ్రామీణ మూలాల్లోని సంస్కృతి సంప్రదాయాలు నేటి తరానికి తెలిసేలా ఈ సినిమా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మనిషికి, ప్రకృతికి మధ్య ఉన్న ఆత్మీయ సంబంధాన్ని ఈ సినిమాలో చూపించారన్నారు. మన తెలంగాణ సంస్కృతిపై విదేశీయులు సైతం డాక్యుమెంటరీలు రూపొందించి ప్రపంచానికి తెలియజేస్తున్నారని, అంత గొప్ప సంస్కృతి మన తెలంగాణదని అన్నారు. ఇలాంటి అనేక సినిమాలు నరసింగరావు గారు తీసి భవిష్యత్ తరాల వారికి మన సంస్కృతి సంప్రదాయాలను తెలియజేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో టిఆర్‌సి చైర్మన్ శ్రీ ఎం.వేదకుమార్, ఎ.జయబాబు, ఎం.చంద్రశేఖర్‌రెడ్డి, ఎం.ఎ.గఫర్, తిప్పర్తి యాదయ్య, ప్రశాంత్, బి.సుధాకర్ గౌడ్, శివకుమార్, పి.కోకిల తదితరులు పాల్గొన్నారు.

టిఆర్‌సి.